బ్రెజిల్‌లో కూలిన విమానం › 8
62 మంది ప్రయాణికులు మృతి



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



అమన్‌కు కాంస్యం
రెజ్లింగ్‌లో పతక కాంతులు
› 11 57కిలోల ఫ్రీస్టయిల్ విభాగంలో కంచు పట్టు
క్రజ్ డెరియన్‌పై అద్భుత విజయం
పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ఐదో కాంస్యం

శనివారం SATURDAY 10.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 66 || వెల (Price) రూ.6.50 | PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD | www.ntnews.com /ntdailyonline




## కాళేశ్వర జలాలు ఇవి కావా?

రైతుల ఆందోళన, బీఆర్ఎస్ నేతల హెచ్చరికతో దిగివచ్చిన రాష్ట్రప్రభుత్వం ఎట్టకేలకు కాళేశ్వరం నీటి ఎత్తిపోత చేపట్టింది. దీంతో సిద్దిపేట జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులు కాళేశ్వరం జలాలతో నిండుతున్నాయి. ప్రధాన జలాశయాల్లోకి ఆరు రోజులుగా నీటి లిఫ్టింగ్ కొనసాగుతున్నది. కాళేశ్వర జలాలు కొండపోచమ్మ సాగర్‌లో పరవళ్లు తొక్కుతున్నాయి.

నిన్నటివరకు కాళేశ్వరం దండగ అన్న కాంగ్రెస్ ప్రభుత్వమే.. ఆ ప్రాజెక్టుల ద్వారానే ఇప్పుడు మెతుకు సీమకు నీటిని అందిస్తున్నది. నాడు అడ్డంకులు సృష్టించినోళ్లే ప్రాజెక్టుల వద్ద ఇప్పుడు హారతులిచ్చి నీళ్లు వదులుతున్నారు. ఎట్టకేలకు గోదావరి జలాలు తరలి రావడంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. వరినాట్లలో వారంతా తలమునకలయ్యారు.



## దవాఖానలో అవస్థ.. ఒకే బెడ్‌పై ఇద్దరికి చికిత్స!

నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని 50 పడకల ప్రభుత్వ దవాఖానలో బెడ్ల కొరతతో రోగులు అవస్థలు పడుతున్నారు. కొద్దిరోజులుగా విజృంభిస్తున్న విషజ్వరాలతో దవాఖానలో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది.కేవలం 50 బెడ్లు మాత్రమే ఉండటంతో బెడ్‌కు ఇద్దరు చొప్పున రోగులకు చికిత్స అందిస్తున్నారు. ప్రత్యామ్నాయంగా బెడ్లు ఏర్పాటు చేయలేదని రోగులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా 50 పడకల ప్రభుత్వ దవాఖానను వంద పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. **– ఖానాపూర్ టౌన్**

# గురుకులాల్లో చావుకేక

## పెద్దాపూర్‌లో విద్యార్థి అనుమానాస్పద మృతి.. 15 రోజుల్లో ఇద్దరు



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం అనిరుధ్ మృతదేహంపై పడి రోదిస్తున్న తల్లి ప్రియాంక

- మరో ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత
- పాముకాటే కారణమని అనుమానాలు
- ఘటనపై ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహం
- ములుగులో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం
- నంచర్లలో 25 మంది విద్యార్థులకు అస్వస్థత

మెట్‌పల్లి/ మెట్‌పల్లి రూరల్/ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 9: ఒక్కగానొక్క కొడుకు.. చదువులో చురుకు.. అని గురుకులానికి పంపిస్తే విగతజీవిగా మారాడు. పక్షం రోజుల క్రితమే ఓ విద్యార్థి మరణించినా.. గురుకుల పాఠశాల సిబ్బంది అదే నిర్లక్ష్యం చూపడంతో మరో ప్రాణం పోయిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వేములవాడ మండలం మర్రిమడ్లకు చెందిన ఎడ్మల కృష్ణారెడ్డి – ప్రియాంక దంపతులకు ఒక్కగానొక్క కొడుకు అనిరుధ్ (12)ను రెండేండ్ల క్రితం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలలో చేర్పించారు. కృష్ణారెడ్డి బతుకుదెరువు కోసం సౌదీలో ఉంటుండగా ప్రియాంక కొడుకుతో › 5వ పేజీలో



## వీధికుక్కల దాడిలో మరో బాలుడి మృతి

### ప్రాణాలు బలిగొంటున్న కుక్కలు

- రాయపోల్‌లో నెల క్రితం దాడి.. ఇన్ఫెక్షన్‌తో మృతి
- కోకాపేటలో నిద్రిస్తున్న బాలుడి మర్మాంగంపై దాడి
- వరంగల్ ఎంజీఎం దవాఖానలో మరో దారుణం
- వదిలేసిన శిశువు మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు
- ఎల్లారెడ్డిపేటలో 8 మందిని కరిచిన పిచ్చికుక్క › 5



దాడుల్లో భారీగా నోట్ల కట్టలు, నగలతో పట్టుబడిన ఉద్యోగి నరేందర్

## మున్సిపల్ అధికారి ఇంట్లో నోట్ల గుట్టలు

- రూ.2.93 కోట్ల నగదు.. 51 తులాల బంగారం!
- అధికారి అక్రమార్జన చూసి నివ్వెరపోయిన ఏసీబీ బృందం
- మిషన్లతో నోట్లు లెక్కించేందుకే 6 గంటలకుపైగా సమయం
- నిజామాబాద్ బల్దియా సూపరింటెండెంట్ నివాసాల్లో ఏకకాలంలో సోదాలు
- రూ.6 కోట్లకు పైగా ఆస్తులు సీజ్
- దశాబ్దకాలంగా ఒకేచోట తిష్టవేసిన దాసరి నరేందర్
- బిల్ కలెక్టర్‌గా మొదలై సూపరింటెండెంట్ స్థాయికి..

› 4





